విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20,సెప్టెంబర్ 2024

నేడు మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని కొండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు నరసింహుడు, ఎంఈఓ వీర ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. గురువారం పోటీల నిర్వహణపై ఆయా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అండర్ -14, 17 విభాగాలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, తదితర పోటీలు ఉంటాయన్నారు.

మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నియోజవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు.

భాస్కర్ రెడ్డి మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : నందికొట్కూరు తాలూకా సిపిఎం సీనియర్ నాయకుడు ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల సీపీఐ జిల్లా సమితి సంతాపం తెలియజేస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలపా రు. నందికొట్కూరు తాలూకా కొణిదల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి తన ఊరి నుండి నందికొట్కూరు వస్తుండగా ముచుమర్రి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఢీ కొట్టడం వలన తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చేర్పించగా కోలుకోలేక మృతి చెందడం జరిగిందని దశాబ్దాల పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరించే వరకు వారికి అండగా నిలిచే కామ్రేడ్ భాస్కర్ రెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు తీరనిలోటని ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతివ్వాలి

విశాలాంధ్ర-డోన్ : భారతదేశ స్వతంత్ర పోరాట అమరవీరుడు భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు అన్నారు.డోన్ గుత్తి రోడ్డు అమ్మ హొటల్ సర్కిల్‌లో ఈనెల 28 భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరుతూ డోన్ మున్సిపల్ కమిషనర్ జయరాంకు గురువారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్‌యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్యప్రతాప్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు విజయ్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రజాక్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ బానిస చెరసాల నుండి విముక్తి చేయడం కోసం 23 ఏళ్ల వయసులోని ఉరితాడును ముద్దాడి భగత్‌సింగ్ స్వతంత్ర పోరాటనికి ఊపిరి పోసాడన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ప్రాణ త్యాగాలను గుర్తించి యువతలో చైతన్య స్ఫూర్తిని నింపాలనిభగత్ సింగ్ గ్రహాన్ని ఈనెల 28న భగత్ సింగ్ జయంతి సందర్భంగా అమ్మ వాటల్ సర్కిల్ నందు ఏర్పాటుకు అనుమతి ఇచ్చి సహకరించాలని వారు కోరారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-బనగానపల్లె: అప్పులు తీర్చలేక యువకుడు తీవ్రమనస్తాపం చెంది చెట్టుకు ఉరేసుకుని మృతి చెందిన సంఘటన నందవరంలో చోటు చేసుకుంది.వివరాల మేరకు నందవరానికి చెందిన కొమ్ము రమేష్ అనే యువకుడు ఎనిమిదిన్నర లక్షలు అప్పు కావడంతో అది తీర్చలేక తీవ్ర మనస్తాపంతో గ్రామ శివారులో మునగ చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. సదరు మృతుడు మూడు రోజుల నుంచి ఇంటి నుండి కనివించట్లేదని చివరకు ఉరి వేసుకొని మృతి చెందాడని భార్య చౌడేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ ను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును సీపీఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా వేసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్, కేజీ రోడ్డు హమాలీ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు చాంద్‌బాషా, లల్లు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మికులు బీసన్న, రాజీవ్,నరసింహులు, ఎం.వి నాగన్న, నాగరాజు, దొరస్వామి, వసంత రాజు, రఫిక్, బాబులున్నారు.

లక్ష్యం దిశగా అడుగులు వేయండి

విశాలాంధ్ర-బనగానపల్లె: విద్యార్థులు ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేయాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. గురువారం బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ రాజారెడ్డికి ప్రిన్సిపల్ రాజిక ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాజారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకను నిర్వహించడం మంచి సంప్రదాయమన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ స్నేహ పూర్వక వాతావరణంలో అందరూ కలిసిమెలిసి తమ అభిప్రాయాలను పంచుకునేందుకు ఒక వేదికలా ఈ ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా కీలకమైనదని , విద్యార్థి దశ దిశ మార్చేది ఇంటర్మీడియట్ అన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాల్లో నిలబడితేమీ తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారన్నారు.కళాశాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే కళాశాల రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా డీఐఈవో సునీత, సీఐ మంజునాథ్ రెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు శీనయ్య, నాయకులు మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కాణిపాక వినాయకునికి పట్టువస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-మహానంది : కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వార్లకు జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకామేశ్వరీ మహానందీశ్వరుల తరుపున పటువస్త్రాలు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎన్ శ్రీనివాస రెడ్డి, విజయ దంపతులు,ఏఈవో, వేదపండితులు ప్రధానార్చకులు భక్తితో సమర్పించారు. ముందుగా కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారి గురుప్రసాద్, వేదపండితులు సుబ్బారావుస్వామి, ప్రధానార్చకులు,ఏఈఓ,లు వేద మంత్రాలు, మంగళవాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వరసిద్ధి వినాయకుడికి పూజలు నిర్వహించి పట్టువస్త్రాలను అలంకరించారు.

ఘనంగా హిందీ దివస్ వేడుకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్14 న హిందీ దివస్ జరుపుతారు కానీ సారి వరుస సెలవుల కారణంగా 19వ తేదీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని కళాశాల ప్రధానోపాధ్యాయులు రఘురామాచార్యులు ఆధ్వర్యంలో హిందీమాస్టర్ గరీబ్‌భాష అధ్యక్షతన దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హిందీ భాష గొప్పదనం, విద్యార్థులు హిందీ భాష పట్ల నైపుణ్యతను కలిగి ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రఘురామచారులు మాట్లాడుతూ మన మాతృభాష కాకుండా మన జాతీయ భాషను కూడా ఆపోసనపట్టి మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు వృత్తి రీత్యా వెళ్లినప్పుడు హిందీ రావడం ద్వారా మన యొక్క జీవన అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఉపాధ్యాయులు, నరేష్, కేశవులు, తాయన్న, నాగేంద్ర, సుజాత, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం



విశాలాంధ్ర-రుద్రవరం: మండలంలోని హరినగరం గ్రామ సమీపంలోని నల్లమల అటవి ప్రాంతంలో బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సైవరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు హరినగరం గ్రామ సమీపంలోని నల్లమల అటవి ప్రాంతంలో నాటు సారా కాస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 500 లీటర్ల బెల్లం వూటను ధ్వంసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

విద్యారులకు విద్యతో పాటు క్రీడలు తప్పనిసరి

విశాలాంధ్ర-చాగలమర్రి : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మను గౌస్ మోహిద్దీన్, హెచ్‌ఎం కోటయ్యలు తెలిపారు.గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరెన్స్ ఆధ్వర్యంలో మండల స్థాయిక్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని 11 ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారన్నారు.విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షెటిల్, యోగా, చెస్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన వారిని మండల స్థాయికి ఎంపిక చేస్తామన్నారు.ఎంపికైన వారు ఈ నెల 24,25 తేదీల్లో ఆళ్ళగడ్డలో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు దాదాపీర్, సుమన్, ఆశాజ్యోతి, శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, పిఈటిలు భారతి, అలివేలు, వెంకటేష్, నాయకులు నాలుగవ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టినాగరాజు, మౌళాలి, హనీఫ్, నూర్‌బాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : కిశోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల తెలిపారు. ముత్యాలపాడులోని ఎస్‌పిజి ఉన్నత పాఠశాలలో పౌష్టిక ఆహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగులు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉంటే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడంతో రక్తహీనత నివారించుకోవచ్చన్నారు. ఫలితంగా వ్యాధులకు దూరంగా ఉంచవచ్చునని చెప్పారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం కిశోర బాలికలకు రక్తహీనత, ఋతుక్రమ సమయంలో పాటించవలసిన పరిశుభ్రతపై వివరించారు.

కార్యక్రమంలో ఇమ్మానియేల్ సుజీవ్, చంద్రకళ, స్టెల్లా, స్వామినాధం, అంగన్‌వాడీ కార్యకర్తలు అసానమ్మ, ఆశీర్వాదమ్మ, అరుణజ్యోతి, మోక్షవతి తది తరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కు న్యాయం చేయలి-సీపీఐ తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ డిమాండ్

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : కొత్తపల్లి మండలం ముసలిమడుగులో ఉపాధి హామీ పథకం నందు శీలం దేవదాస్ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న ఇతనిపై ముసలిమడుగులో కొందరు ఫీల్డ్‌అసిస్టెంట్ పని ఆశించి శీలం దేవదాసును ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం నుండి తొలగించుటకు ఈయనకు సంబంధం లేని ఆరోపణలు రాసి గ్రామ పిడికి ఇచ్చిన ఫిర్యాదు పత్రమును జిల్లా అంబుడ్స్ పర్సన్ కు విచారణ నిమిత్తము ఫిర్యాదు పత్రములు ఇవ్వడం జరిగింది బుధవారము జిల్లా అంబుడ్స్ పర్సన్ ఎంపీడీవో, ఏపీఓ,ఈసీ,టెక్నికల్ అసిస్టెంట్లు ల సమక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారులు ఫిర్యాదుదారులు అందరూ కుమ్మక్కై చేయని తప్పులు అన్నియు ఫీల్డ్ అసిస్టెంట్ మీద మోపి ఫీల్డ్ అసిస్టెంట్ శీలం దేవదాస్ ని తొలగించుటకు కుట్రలు చేయడం నేరం అంటూ సిపిఐ ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి టి ప్రతాప్ అన్నారు నాయకులకు అధికారులు భయపడి అమాయకులు అయిన ఫీల్డ్ అసిస్టెంట్ను తొలగించడం క్షమించరాని నేరం సంబంధిత విషయాలపై ఎంపీడీవో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ ఈసీ వీలు అందరూ కాదు అని కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ కు బిల్లులు చేసే అధికారము స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ అమలు చేయగలడా కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తెచ్చిన రిపోర్టును సమగ్రముగా విచారణ చేసి సంబంధిత అధికారులైన ఎంపీడీవో ఏపీవో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్ లపై కఠినమైన చర్యలు తీసుకొనవలసినదిగా జిల్లా ఉన్నత అధికారులను డిమాండ్ చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ పై తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ సీపీఐ తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ డిమాండ్ చేశారు.

సైబర్ నేరాలు అరికట్టాలంటూ ఎస్పీకి వినతి

విశాలాంధ్ర-నంద్యాల: ఉపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ ఆత్మహత్య దుర్ఘటనను మరవకముందే, ఇంకొక లోన్ యాప్ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉందని జేఏసి దృష్టికి రావడంతో అప్రమత్తమయిన నంద్యాల ముస్లింజాయింట్ యాక్షన్ కమిటీ గౌరవాధ్యక్షులు ఎస్ఎండి అబులైస్, అబ్దుల్ సమద్‌లు వెంటనే బాధితునికి కలిసి కౌన్సిలింగ్ ఇచ్చి, అతన్ని ఎస్పీ ద్వారా ధైర్యం కల్పించారు. బాధితుడు వివరిస్తు తన దగ్గర వ్యాపారానికి డబ్బు లేక వేరే దారి లేక లోన్ ఆప్‌లలో చిన్న మొత్తాలు బాకీ తీసుకున్నానని, దానికి వారు రెండింతల డబ్బు నా నుంచి రాబట్టారని, ఎంత డబ్బు ఇచ్చినా ఇంకా ఇవ్వాలని తనను బ్లాక్మెయిల్ చేసి వెధిస్తున్నారని, ఒకవేళ డబ్బులు ఇవ్వని పరిస్థితుల్లో తన ఫోటోలను తన కుటుంబ సభ్యుల ఫోటోలను మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన ఫోటోలు వీడియోలు తయారు చేసి, తన దగ్గర బంధువులకు స్నేహితులకు తనకు తెలిసిన వారికి పంపిస్తామని బెదిరిస్తున్నారని, సమాజంలో తనకు మంచి గౌరవం ఉందని, కాబట్టి వారు ఇటువంటి పని చేస్తే తన పరువు పోతుందని బాధపడుతూ చెప్పాడు. ఎస్పీ అతని కేసును సైబర్ క్రైమ్ వారికి అప్పగించి కేసు నమోదు చేయమని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, లోన్ యాప్ ల వలలో చిక్కుకున్న వారు తమ ఇంటి నుండి 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి రిపోర్టు చేయవలెనని లేదా సైబర్ క్రైం.జీఒవి.ఇన్ లో తమ కేసు నమోదు చేయాలని, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని ఆత్మహత్య లాంటి వాటికి పాల్పడవద్దని హితవు పలికారు.

ఆత్మహత్యకు కారణమైన నిందితులను శిక్షించాలి

నంద్యాల పట్టణం సలీమ్ నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సయ్యద్ ఖలీల్ అహమ్మద్ ఆన్లైన్ మోసాల బారిన పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రానాకు వినతి పత్రం అందించడం జరిగిందని ముస్లిం జేఏసీ కన్వీనర్ గన్ని అబ్దుల్ కరీం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాస్టర్ సర్దార్ ఖాన్, ఇద్రిస్ షేక్, పుణ జుబేర్, ఖాజాబాబా తదితరులు పాల్గొన్నారు.

చీనీ ధరల పతనంతో రైతుల కుదేలు

విశాలాంధ్ర- చాగలమర్రి: చీనీ కాయల ధరలు పతనమవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.జిల్లా వ్యాప్తంగా దాదాపు 1,300 ఎకరాల్లో చీనీ తోటలు సాగవుతున్నాయి. దిగుబడులు బాగుండటంతో తమ కష్టాలు తీరాయని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సమయంలో ధర పతనమవడంతో ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. 4 నెలల కిందట చీనీ కాయలు టన్ను రూ.50 వేల నుంచి రూ.65 వేల వరకు పలికింది. ప్రస్తుతం ఒక్కసారిగా టన్ను ధర రూ.20వేలకు పడిపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది.

డిమాండ్ లేక..

వేసవిలో చీనీ కాయలకు డిమాండు ఉండటంతో టన్ను రూ.50 వేల నుంచి రూ.65 వేల వరకు కాయ సైజును బట్టి ధర పలికింది. ప్రస్తుతం వర్షాకాలంలో కాయలు,కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు ఢిల్లీ, కోల్కతా, ముంబై, బెంగళూరు, చెన్నై తదితర నగరాలకు ఎగుమతులు తగ్గడంతో ధర పడిపో యింది. ఫలితంగా రైతుల పొలాల్లోని చెట్లలో కాయలు అలానే ఉన్నాయి. పండి పోయి రాలిపోతున్నాయి. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని చాగలమర్రి మండలంలోని చాగలమర్రి, చింతలచెరువు, కొలుములపేట, తదితర గ్రామాల్లో సుమారు 40 ఎకరాలలో రైతులు చీనీ పంటలు సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులతోపాటు వాతావరణం అనుకూలించక చీనీ తోటలకు తెగుళ్లు సోకింది. పంటను కాపాడేందుకు రైతులు పెద్దఎత్తున ఎరువులు కొనుగోలు చేసి పిచికారీ చేశారు. చివరికి అరకొరగా దిగుబడులు వచ్చాయి. ఈ క్రమంలో ధరలు పతనమవడంతో చాలా మంది కాయలను అలానే వదిలేస్తున్నారు.

తక్కువ ధరకు అడుగుతున్నారు
చంద్రశేఖర్ రెడ్డి, రైతు-కొలుములపేట

పంట దిగుబడులు ఉన్నప్పుడు మంచి ధర ఉండటం లేదు. విప ణిలో టన్ను రూ.50 వేలు ఉన్న వ్పుడు పంట దిగుబడులు ఉండవు. మంచి దిగుబడులు వచ్చినప్పుడు టన్ను రూ.15 వేలకు వ్యాపారులు అడుగుతు న్నారు. నేను ఆరేళ్ల కిందట మూడెకరాల్లో చీనీ పంట సాగు చేశా. రెండేళ్ల పాటు ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రస్తుతం ధర పడిపోవడంతో నష్టపోయాం.

ఆయా నుండి తప్పుకునేలా వేధిస్తున్నారు..చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : నిత్యం ఏదో ఒక కారణం చూపుతూ అంగన్వాడి ఆయా పోస్ట్ కు రాజీనామా చేసేలా కొందరు వేధిస్తున్నారని అబ్దుల్లాపురం అంగన్వాడి కేంద్రం సహాయకురాలు డి.ఉసేన్‌బి పలు ఆరోపణలు చేశారు గురువారం మండల కేంద్రంలో జ్వాలా కాంప్లెక్స్ నందు ఆమె విలేకరులతో మాట్లాడారు. అబ్దుల్లాపురం అంగన్వాడి కేంద్రం సహాయకురాలుగా విధులు నిర్వహిస్తున్న తనపై గ్రామానికి చెందిన టీడీపీ మహిళా లక్ష్మీనారాయణమ్మ, భూపాల్, కిషోర్, దుర్గంజనలు నిత్యం వేధిస్తూ రాజీనామా చేసేలా ఒత్తిడి తెస్తున్నారన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వేధిస్తున్నారన్నారు. ఎలాంటి అధికారం లేనప్పటికీ లక్ష్మీనారాయణమ్మ పలుమార్లు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ప్రతిరోజు తన ఇంటి వద్దకు అంగన్వాడి కేంద్రం తాళాలు పెట్టి తీసుకువెళ్లాలని హెచ్చరించారని అందుకు సంబంధించిన వీడియోలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.పిల్లలకు అంగన్వాడి సరుకులు ఇవ్వడం లేదని, పిల్లలను ఇంటి వద్దకు వచ్చికేంద్రానికి తీసుకు వెళ్ళడం లేదని, పిల్లలను సరిగా చూడడం లేదని లేనిపోని ఆరోపణలు ఫిర్యాదు చేశారని పై వాటిలో ఎలాంటి నిజం లేదని తనను రాజీనామా చేసేలా వేధిస్తున్నారని తెలిపారు.

తాను రాజీనామా చేస్తే తమ అనుచర మహిళను సహాయకురాలుగా నియమించుకునేలా చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

పసుపులో తెగులు వ్యాధి నిర్ధారణ

విశాలాంధ్ర-వెలుగోడు : మండలంలోని మోత్కూరు, మాధవరం గ్రామాల్లో రైతులు సాగుచేసిన పసుపు -వరిలో తెగులు వ్యాధి నిర్ధారణ కొరకు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, నంద్యాల డీఆర్సి ఏవో హేమలత క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటలో పురుగు ఉనికిని, చీడపీడల ఉధృతి మరియు వ్యాధి నిర్ధారణ గుర్తించి పిడిఎస్ఎస్ యాప్ ద్వారా క్షేత్రస్థాయి నుండి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. యాప్ ద్వారా వచ్చిన సమాచారాన్ని డిఆర్సి వారు పరిశీలించి ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలకు అందజేస్తారు,మరల శాస్త్రవేత్తలు వ్యాధికి, తెగుళ్ళకు గురైన పంటకు సస్యరక్షణ చర్యలు అంతర్జాలంలో తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగలింగం రైతులు సాయి రెడ్డి, సుధాకర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఘనంగా బైరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : సీనియర్ రాజ కీయ నాయకులు, రాయలసీమ ఉద్యమనేత, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నందికొట్కూరు పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన స్వగృహం నందు కేక్ కట్ చేసి సం బరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభు త్వ ఆసుపత్రిలో టీడీపీ నాయకులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు దామగట్ల ఉసేన్ మియ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ప్రత్యేక గుర్తింపు పొంది, రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేయడం జరిగిందని, అదేవిధంగా నందికొట్కూరు నియోజకవర్గనీ అభివృద్ధి పదంలో నడిపించినటువంటి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు మురళి రెడ్డి, రుస్తుం బేగ్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, నాగాలూటి గోకారి, బంగారు వెంకటేశ్వర్లు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాస్కర్ రెడ్డి మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు
ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు

విశాలాంధ్ర-నందికొట్కూరు: నియోజకవర్గంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూలో ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు తెలిపారు. భాస్కర్‌రెడ్డి మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపున్నామన్నారు. గురువారం భాస్కర్ రెడ్డి స్వగృహం కొణిదెలలో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆయన వెంట సీపీఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలోనూ రాణించాలి

విశాలాంధ్ర-నంద్యాల : నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో మండల స్థాయి ప్రభుత్వ పాఠశాల క్రీడాకారుల ఎంపిక పోటీలకు ముఖ్య అతిధిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని కోరారు. క్రీడాకారులందరూ ఉత్తమ ప్రతిభ కనబర్చి నంద్యాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతిభ కల్గిన క్రీడాకారులను తాను అన్నివిధాలుగా తోడు ఉంటానన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ పీడీ, మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టర్ చలపతి, జనరల్ సెక్రటరీ శివప్రసాద్, మున్నా, చలంబాబు, శ్యాంసుందర్‌గుప్త, జనార్ధన్, సుధాకర్, చాంద్, దీపక్‌రెడ్డి, బాలహాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జంక్ ఫుడ్ తినరాదు

విశాలాంధ్ర-అవుకు: బయట తయారు చేసే జంక్ ఫుడ్ లను విద్యార్థులు తినరాదని ఐసీడీఎస్ సూపర్వైజర్ శివమ్మ హెచ్చరించారు. అవుకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల-సంఘపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ శివమ్మ మాట్లాడుతూ 8,9,10వ తరగతి అమ్మాయిలు పౌష్టిక ఆహారం గురించి తెలుసుకొని పౌష్టికాహారాలైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ,కోడిగుడ్లు, పాలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అన్ని రకాల పోషకాలు కలిగిన మొలకెత్తిన గింజలు రోజు తినడం వలన చదువు,ఆటపాటల్లో బాగా రాణిస్తారన్నారు. జంక్‌ఫుడ్ తినడం కారణంగా ఎసిడిటీ,క్యాన్సర్ వంటి వ్యాధులు సంక్రమించే ప్రమాదముందన్నారు. వాటిని దూరంగా ఉంచాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చెన్నకేశ్వరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కారు కింద పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-బనగానపల్లె: కారు కింద పడి మూడేళ్ల అబుబకర్ సిద్ధిక్ అనే బాలుడు మృతి చెందిన సంఘటన ఇల్లూరు కొత్తపేట చోటు చేసుకుంది. కొత్తపేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మహమ్మద్ అలీ, రెహనా దంపుతుల కుమారుడు అబుబకర్ సిద్ధిక్ (3) ఆడుకుంటున్న సమయంలో కారు ఢీ కొట్టింది. బాలుడి తలపై నుంచి కారు దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మూడేళ్ల బాలుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని తోడేంళ్లపల్లెలో పాడిరైతు రమణకు చెందిన గడ్డివాములు గురువారంతెల్లవారుజామున దగ్ధమయ్యాయి. గ్రామంలో కల్లంలో ఉన్న గడ్డివాములకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో గడ్డివాములు మంటలు చెలరేగి కాలుమూడిదయ్యాయి. దీంతో బాధితుడికి దాదాపు రూ.50వేలు నష్టం వాటిల్లింది.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని పెట్నికోటలో స్వచ్ఛత హి సేవ కార్య క్రమంలో భాగంగా రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం గ్రామంలోని సచివాలయంలో డా.శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 141 మందికి వైద్య సేవలు అందించి రెండు నెలలకు సరిపడా ఉచితంగా మందులు అందించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహంచవద్దని తెలిపారు.రాంకో మెన్స్ జీఎం అజ్మల్ అహ్మద్, ఏజీఎం సతీష్, రాంకో ఉద్యో గులు మహిపాల్ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భూమా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : తాలూకా వైసీపీ నాయకులు భూమాకు కిషోర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఆయన కార్యాలయంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా కిషోర్ రెడ్డి తల్లి శివ లక్ష్మమ్మ కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయ కులు అంబటి మహేశ్వర్‌రెడ్డి, సర్వాయిపల్లి రాజా, నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి , మోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, బాచ్చాపురం ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, సెప్టెంబర్ 2024

రామకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-చిప్పగిరి: రాష్ట్ర సీపీఐ కార్యదర్శి రామకృష్ణ సోదరుడు చిన్న రామకృష్ణ మృతికి సీపీఐ తీరని లోటని ఆలూరు నియోజక వర్గం టీడీపీ సీనియర్ నాయకులు, యూత్ అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి రామకృష్ణ అడుగుజాడల్లో నడుస్తూ నియోజక వర్గంలోని ప్రజా సమస్యలపై వాటిని వ్యక్తి చిన్న రామకృష్ణ అన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని రైతుల పక్షాన నిలబడి అన్నదాతకు అండగా ఉన్న ఆయన సేవలు గుర్తించి సీపీఐ ఉమ్మడి కర్నూలు జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా ఎంపిక చేశారన్నారు. ఇలాంటి వ్యక్తి మృతి చెందడం సీపీఐకి తీరనిలోటని తెలియజేస్తూ మృతి చెందిన చిన్ని రామకృష్ణకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

సెక్యూరిటీ గార్డులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు పెండింగ్‌లోని 4 నెలల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ ప్రభుత్వ వైద్యశాల సెక్యూరిటీ గార్డుల యూనియన్ అధ్యక్షకార్యదర్శులు రాజు, ప్రణీత్‌లు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం వద్ద సెక్యూరిటీ గార్డుల సంఘం అధ్యక్షులు రాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి రావాల్సిన జీతాలు కూడా ఇవ్వలేదన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ ఎండిని అడిగితే ప్రభుత్వం నుంచి నాకు ఆరు నెలల బిల్లులు రావాల్సి ఉన్నాయని ఇంతవరకు ఆ బిల్లులు రాలేదనంటున్నారన్నారు. సూపరింటెండెంట్‌ను అడిగితే తనకు సంబంధం లేదంటున్నారని తెలిపారు. ప్రజావేదికలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా నెల వేతనం చెల్లించారని తెలిపారు. వెంటనే అధికారులు ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ వేతనాలు ఇప్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో బాలన్న, భాస్కర్, నవీన్, దాస్, ఉరుకుంద, శ్రీను, ఖాశింబీ, శిరిషా, ప్రభులత, రాజేశ్వరీ తదితరులు ఉన్నారు.

సీపీఐ జిల్లా నాయకత్వానికి రూ.20వేల అందజేత

విశాలాంధ్ర-కోడుమూరు: వరద బాధితుల సహాయార్థం ప్రజల దగ్గరి కెళ్లి విరాళాల ద్వారా సేకరించిన రూ.20వేల నగదు ఆర్థిక సహాయాన్ని సీపీఐ జిల్లా నాయకత్వానికి కోడుమూరు సీపీఐ నాయకులు అందజేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కేంద్రం నుంచి వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీరైతుసంఘం కార్యదర్శి కె.జగన్నాథం,జిల్లా కార్యదర్శి పంపన్నగౌడులకు పార్టీ నాయకులు బికృష్ణ,బి రాజు, డి శేషుకుమార్, మద్దూరు చిన్న రాముడు తదితరులు రూ. 20 వేల నగదును వారి చేతులమీదుగా జిల్లా నాయకత్వానికి అందజేశారు. వరద బాధితుల సహాయార్థం స్థానిక సీపీఐ నాయకులు పట్టణంలోని చిన్న చిన్న వ్యాపారస్తులైన కూరగాయల వ్యాపారస్తులు, కార్మికులు, ప్రజలందరినీ కలుసుకొని రూ. 20వేల విరాళాలు సేకరించి వరద బాధితులకు తమ వంతు ఆపన్న హస్తాన్ని అందిస్తున్నందుకు కోడుమూరు పార్టీ నాయకత్వాన్ని, దాతలైన ప్రతి ఒక్కరికి జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్,ఆటో యూనియన్ నాయకులు మధు,హమాలీ కార్మికులు,సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా-మహిళ దుర్మరణం

విశాలాంధ్ర-పత్తికొండ: ఆటో బోల్తా పడి మహిళ దుర్మరణం చెందిన సంఘటన పత్తికొండలో చోటుచేసుకుంది. పత్తికొండ పట్టణం రామకృష్ణారెడ్డినగర్, నరసింహారెడ్డినగర్, కొండగేరికి చెందిన మహిళలు వ్యవసాయ పనుల కోసం కొత్తపల్లికి ఆటోలో వెళుతుండగా మార్గమధ్యంలో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడడం జరిగింది. కూలీలలో గౌరవ లక్ష్మిదేవి (55) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మిగిలిన 6 మంది కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, కేడీ సీసీ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ రామచంద్రారెడ్డి ఆసుపత్రికి చేరుకుని గాయపడ్డ కూలీలను పరామర్శిం చారు. అనంతరం మృతదేహాన్ని సందర్శించారు.

మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

ఆటో బోల్తా పడి మృతి చెందిన గౌరవ లక్ష్మీదేవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. గాయపడ్డ కూలీలకు రూ.లక్ష చొప్పున చెల్లించి కోలుకునేంతవరకు వైద్య సేవలు అందించాలన్నారు. పరామర్శించిన వారిలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, వైసీపీ నాయకులు సుంకన్న, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

హాస్టల్ వార్డెన్ ప్రమీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఆదోని : మండల పరిధిలోని మండిగిరి కాలనీలో ఉన్న బీసీ బాలికల ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ ప్రమీలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు. గురువారం హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు ఫుడ్‌పాయిజన్‌కు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ బృందం వెళ్లి విద్యార్థినిలు ఎదుర్కొంటున్న పరిస్థితులను కనుక్కొని పరా మర్శించారు.అనంతరం దస్తగిరి మీడియాతో విద్యార్థినిలు ఉదయం హాస్టల్లో టిఫిన్ చేసి వెళ్లగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వాంతులు చేసుకుని కళ్ళు తిరిగి పడిపోయారని,లెక్చలర్స్,విద్యార్థునూలు గమనించి వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో కూడా ఓ విద్యార్థికి అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుందన్నారు. విద్యార్థులు వరుస సంఘటనలకు గురవుతున్న వార్డెన్ ప్రమీల చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిలువుటు అద్దంగా సమస్యలు దర్శనమిస్తున్నాయన్నారు. నాణ్యమైన భోజనంతో పాటు, మంచి పౌష్టికాహారం అందించకుండా విద్యార్థినీల కడుపు కొట్టి అక్రమ సంపాదనకు పాల్పడుతుందని ఆరోపించారు.హాస్టల్లో బిల్స్ రాలేదని విద్యార్థినీలకు అరకొరా వసతులు కల్పించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. విద్యార్థినీల ఆరోగ్యం కంటే తన సంపాదనే ప్రధానంగా భావించేటటువంటి వార్డెన్ తక్షణమే సస్పెండ్ చేయాలని, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మోహన్,శ్రీకాంత్,శివ తదితరులున్నారు.

గడువు పొడగింపు

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కొరకు దరఖాస్తు చేసుకుంటూ కు ఆన్లైన్లో అప్లికేషన్ దరఖాస్తు చేసుకున్నటకు ఈనెల 24 వరకు పొడిగించినట్లు డీఈవో సామ్యూల్ గురువారం ఒక ప్రకటన తెలిపారు.ప్రభుత్వ, జిల్లాపరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శపాఠశాలలో 8 తరగతి చదువుతూ కుటుంబ వార్షిక ఆదాయం రూ.3,50,000 లోపున్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష రాయుటకు అర్హులు. నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డులో విధంగానే విద్యార్థి పేరు నమోదు చేయాలి. ఓసిబిసి విద్యార్థులకు రూ.100 లు, ఎస్సీ,ఎస్టీ, విద్యార్థులకు రూ.50లు ముందుగానే లేదా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం సంప్రదించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

పంటల పైన గులాబీ రంగు పురుగుమందుపై అవగాహన

విశాలాంధ్ర-జిల్లా పరిషత్ : గురువారం ఉద్యానభవన్ నందు జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులకు , సహాయ వ్యవసాయ సంచాలకులకు, జిల్లా శిక్షణ కేంద్ర అధికారులకు మరియు ఆత్మ సిబ్బందికి పత్తి పంటను ఆశించు గులాబీ రంగు పురుగుపై ఒకరోజు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారిని శ్రీమతి.పి.ఎల్ వరలక్ష్మి గారు మరియు కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లి శాస్త్రవేత్త బాలరాజు హాజరవడం జరిగినది. యాగంటిపల్లి శాస్త్రవేత్త బాలరాజు గులాబీ రంగు పురుగు ఆశించకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు మరియు ఆశించిన తర్వాత తీసుకోవలసిన చర్యల గురించి దృశ్య రూపంలో వివరించడం జరిగినది. జిల్లా వ్యవసాయ అధికారిని శ్రీమతి పిఎల్ వరలక్ష్మి మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు గులాబీ రంగు పురుగు ఆశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆశించిన తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించవలసినదిగా ఆదేశించడం అయినది తద్వారా రైతులు నాణ్యమైన ప్రతి ఉత్పత్తిని మరియు అధిక దిగుబడి పొందేలా ఇప్పుడు చేయాలని కోరారు.

వాల్మీకి- బోయల ను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-పత్తికొండ: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. గురువారం వాల్మీకి బోయ సంఘం నాయకులు ఆర్డీవో రామలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక తరహాలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చి న్యాయం చేయాలన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు 2019, 2024 ఎన్నికల ప్రచారంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటను అమలు చేయాలన్నారు. వాల్మీకి బోయలపై అక్రమంగా బనాయించిన రౌడీషీట్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జున్, నాయకులు రామకృష్ణ, రాజశేఖర్ నాయుడు, రామానాయుడు, చంద్ర, గిరి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : నగరంలోని పలుప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను నగర పాలక కమిషనర్ రవీంద్రబాబు పరిశీలించారు. గురువారం పాతబస్తీ, ఎన్ఆర్ పేట్, బంగారు పేట, సంకల్‌బాగ్, కల్లూరు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. పరిమళ నగర్, సెట్కూర్ కార్యాలయం వద్ద నున్న అన్న క్యాంటీన్లను పరిశీలించారు.

జాయింట్ కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

జాయింట్ కలెక్టర్ ను కలిసిన కమిషనర్ జాయింట్ కలెక్టర్ బి.నవ్యను నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు పూల మొక్కను జాయింట్ కలెక్టర్‌కు అందజేసి నగర పాలక కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలకసంస్థ కార్యాలయంలో మేయర్ బి.వై.రామయ్యను కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. కమిషనర్‌ను శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్లు జుబేర్ యూనూస్, క్రాంతి కుమార్, కృష్ణకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాంబశివరావు, షేక్ అహ్మద్ తదితరులున్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: గర్భవతులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు, ఆర్డీవో రామలక్ష్మి సూచించారు. గురువారం ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణంలో గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం పై పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో స్త్రీ లేనిదే సృష్టి లేదని గర్భవతులైన మహిళలకు, జన్మనిచ్చిన తల్లులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించి వారి శ్రేయోభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం 3 నెలల గర్భవతులకు అంగన్వాడి టీచర్లు సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో లలిత, తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు, లోకానాథ్, వెంకటపతి, బిటి. గోవింద్, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, హరి, మీరా హుస్సేన్, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రంలో 1,8,9,12,అంగన్వాడి సెంటర్లలో సీడీపీవో లకు సూపర్వైజర్ సునీత సరస్వతి ఆధ్వర్యంలో పౌష్టికఆహార మహోత్సవాల కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు,చిన్నపిల్లలతో తల్లులతో పౌష్టిక ఆహార ప్రోటీన్లు ఆకుకూరలు సమతుల్యంగా తీసుకోవడం ఆరోగ్యమైన శిశువుకి జన్మనియచ్చు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమం మొదలుపెట్టిందన్నారు.పౌష్టికఆహారం తీసుకోవడం వలన బాలింత మరణ శిశు మరణాలు అరికట్టొచ్చన్నారు. విజయ కుమారి, రేణుక, జ్యోతి, మమత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లార్తి షేక్షావలి దర్గా హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని హిందూ ముస్లింల పుణ్య క్షేత్రమైన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాల్లో మే నుండి సెప్టెంబర్ వరకు భక్తులు దర్గా ఆవరణంలోని హుండీలో వేసిన నగదును, వెండి సామాన్లను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి సబిహా పర్వీన్, ఈవో ఇమ్రాన్, ఆదోని డివిజన్ ఇన్స్పెక్టర్ సోహెల్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు.హుండీ ఆదాయం రూ.8,87,500 నగదు, 10 వెండి గుర్రాలు, 10 వెండి ఉయ్యాలాలు వచ్చాయని ఈవో ఇమ్రాన్ తెలిపారు.లెక్కింపులో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ నాయక్, కానిస్టేబుల్ రామాంజనేయరెడ్డి, గురుప్రసాద్, దర్గానిర్వాహకుడు పాల్గొన్నారు.

పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కోడుమూరు : పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కోడుమూరు కో-లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించారు.గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవాలో భాగంగా సఫాయి మిత్ర సురక్ష కింద కోడుమూరు కో- లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులందరికీ బిపి,షుగర్, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఈఓ నరసప్ప,హెల్త్ సూపర్వైజర్లు ఉమాబాయి,కమాల్ సాహెబ్, కోడుమూరులోని అన్ని సచివాలయాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. గురువారం ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు గురువారం సర్కిల్ కార్యాలయంలో సూపరిండెండెంట్ ఇంజనీర్‌కి సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌కి మరియు ఏపీ టీఎస్ విజిలెన్స్ వారికి వినతిపత్రం అందజేశారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని కోరడం జరిగినది ఎస్ఈ స్పందిస్తూ అతి త్వరలోనే మీటర్ రీడర్స్‌కు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రతి డివిజన్ మరియు సబ్ డివిజన్ నుండి మీటర్ రీడర్లు మీటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిస్కమ్స్ సెక్రెటరీ సురేష్, రీజినల్ అధ్యక్షులు నవీన్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, కర్నూల్ జిల్లా అధ్యక్షులు బి.రాజు, కార్యదర్శి హమీద్, కోశాధికారి రాముడు,వేద వేషముని, వీరేష్, రాజు షఫీ గోపికృష్ణ, వీరశేఖర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి రూ. 25 వేల విరాళం

విశాలాంధ్ర-పెద్దకడబూరు: విజయవాడలోని వరద బాధితులకు పెద్దకడబూరులోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అండగా నిలిచారు. గురువారం పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి,ఉపాధ్యాయులు ప్రసాద్, పుల్లయ్య, శామ్యూల్ రెయిన్ బో ఇంగ్లీషు మీడియం హైస్కూల్ తరుపున వరద బాధి తులకు సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 వేలు నగదును అందజేశారు. అలాగే మరో రూ.10 వేలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య అసోసియేషన్‌కు వరద బాధితులకు కోసం రేయిన్ బో ఇంగ్లీషు మీడియం హైస్కూల్ తరుపున అందజేస్తామని కరస్పాండెంట్ గోవిందరెడ్డి తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపా రు. వరద బాధితులను ఆదుకొనేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

సక్రమంగా వంట చేయని ఏజెన్సీని మార్చండి

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని నేరనికి మండల ప్రాథమికోన్నత పాఠశాలలో వంట ఏజెన్సీ సక్రమంగా మధ్యాహ్న భోజనాన్ని వండటం లేదని వెంటనే వంట ఏజెన్సీని మార్చాలని టీడిపి నాయకులు గాదిగౌడ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ రాము, వైస్ చైర్మన్ ముత్తమ్మ గ్రామస్తులు గురువారం ఎంఈఓ సత్యనారాయణకు వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం విద్యార్థుల పౌష్టిక ఆహారం కోసం ప్రవేశపెట్టిందని వంట ఏజెన్సీలు సక్రమంగా మధ్యాహ్న భోజనాన్ని వండటం లేదని, నాణ్యతగా లేదని, రుచిగా సుచిగా లేదని వాపోయారు వంట ఏజెన్సీ మార్చి కొత్తవారికి ఇవ్వాలని లేకపోతే జిల్లా ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. వంట ఏజెన్సీ పై ఫిర్యాదు అందిందని విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఎంఈఓ సత్యనారాయణ పేర్కొన్నారు.

రైతుల కష్టాన్ని రాబందుల్లా పీక్కుతింటున్న కమిషన్ ఏజెంట్లు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: స్థానిక వ్యవసాయ మార్కెట్లో రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటను కొంత మంది కమిషన్ ఏజెంట్లు కమిషన్ పేరుతో రైతుల కష్టాన్ని రాబందుల పీకు తింటున్నారని,తక్షణమే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,అలాంటి దుకాణాల లైసెన్స్ రద్దు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు. అనంతరం గురువారం సీపీఐ కార్యాలయంలో ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న మాట్లాడుతూ వేరుశనగ విక్రయాలకు ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ పెట్టింది పేరు,ఈ వ్యవసాయ మార్కెట్‌కు మన జిల్లా నుండే కాకుండా అనంతపూర్ జిల్లా, రాయచూర్,తెలంగాణ జిల్లాల నుండి పెద్ద ఎత్తున వేరుశనగ పంటను తీసుకురావడం జరుగుతుందని,ఇతర ప్రాంతాల నుండి వేనశెనగ పంటను తీసుకొచ్చే ఆటో, ట్రాక్టర్ ఇతర వాహనాల డ్రైవర్లకు కొంత డబ్బులు ఏరవేసి కమిషన్ ఏజెంట్లు, సరుకును తమ దుకాణాలకు తీసుకొస్తే సంచికి రూ.10 నుండి 20లు కమిషన్ ఇస్తామని ఒప్పందాలు చేసుకుని ఈ పద్ధతిలో కర్షకుల కష్టాన్ని నిలువు దోపిడీ చేస్తున్నారని వారు తెలిపారు. ఒక ఏజెంట్ దగ్గరకు సరుకును తీసుకెళ్లి విక్రయిస్తే, ఆ ఏజెంట్ కాకుండా మరో ఏజెంటు డబ్బులు ఇవ్వడం జరుగుతుందని ఆవిధంగా రెండింతల కమిషన్‌ని రైతుల వద్ద నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని, రైతులు పంటలు విక్రయించిన తర్వాత తక్ పట్టీ ఇచ్చి 100 కీ 2 రూపాయలు కమిషన్ ఉండగా అందుకు విరుద్ధంగా, 4 రూపాయలు కమిషన్ తీసుకోవడం జరుగుతుందనీ ఏడాదికి రైతులపై 2 కోట్ల రూపాయలు అదనపు భారం పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయ మార్కెట్ కమిషన్ల ఏజెంట్లు దోపిడీ చేస్తున్న, అధికారులు తర్పీదలతో కాల యాపన చేయకుండా తక్షణమే తక్షణమే వారి లైసెన్స్ రద్దు చేయాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనకార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, సమీవుల్లా,కాజా, మల్లికార్జున గౌడ్, సుంకన్న, నరసింహులు రామాంజనేయులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లార్తి దర్గాను దర్శించుకున్న పత్తికొండ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- హొళగుంద: ప్రసిద్ధ హిందూముస్లింల పుణ్య క్షేత్రమైన ఎల్లార్తి షేక్ షావలి, షాషావలి దర్గాలలో గురువారం పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ బాబు దర్శించుకుని ప్రత్యేక ఫాతిహాలు చదివించారు. శ్యాంబాబుకు ముజావర్లు స్వామివారి చాదర్‌తో ఆశీర్వదించి ప్రత్యేక ఫాతిహాలు చదివి తీర్థప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే కు దర్గా నిర్వాకుడు మల్లికార్జున శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కె ఈ శ్యాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన నిరంతరంగా కొనసాగాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు కురవాలంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశానని అన్నారు ఎమ్మెల్యే వెంట దర్గా నిర్వాహకుడు మల్లికార్జున, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈవో కార్యాలయంలో ఎమ్మెల్యే కూర్చొని దర్గా సమస్యలు అభివృద్ధి గురించి చర్చించారు.

మౌలిక సదుపాయాలు కల్పనలో విద్యాశాఖ విఫలం-ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర-ఆస్పరి: మండల పరిధిలోనే బిల్లేకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ విమర్శించారు. గురువారం హైస్కూల్ నందు ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ నందు మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. పాఠశాలలో ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్ లేకపోవడంతో విద్యార్థులు స్వయంగా ఇళ్ళ నుండి మంచినీళ్లు తెచ్చుకొని తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నాడు - నేడు పనులు పాఠశాలలో ప్రారంభించారని, గదుల నిర్మాణం పూర్తి కాకుండా మధ్యలోనే అసంపూర్తిగా పనులు ఆగిపోయాయన్నారు. మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పాఠశాల పక్కనే రోడ్డు ఉండడం వల్ల పహారా గోడ లేకపోవడంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. విద్యాశాఖాధికారులు స్పందించి, పాఠశాలలో విద్యార్థులకు ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, పహారా గోడ నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని, అసంపూర్తిగా మధ్యలోనే ఆగిపోయిన నాడు - నేడు పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, నాయకులు నవీన్, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురైన బాలిక

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని దూదేకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న సౌమ్య పాము కాటుకు గురైంది. పాఠశాలలో విశ్రాంతి సమయంలో బాలిక సౌమ్య మూత్ర విసర్జనకు వెళ్ళగా పాము కాటు వేసింది. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాము కాటుకు గురైన బాలికను చికిత్స కొరకు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రాణ పాయం లేదని 24 గంటలు అబ్జర్వేషన్‌లో ఉంచాలన్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ ఎంపీటీసీ పెద్ద ఈరన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్‌లు ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణం వెనుక భాగంలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకు పోవడంతోనే విషపురుగులు తిరుగుతున్నాయని, హెచ్ఎం భాస్కర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో హాకీ స్టిక్స్ పంపిణీ

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో చదివి క్రీడల పట్ల ఆసక్తి ఉండి రాష్ట్రస్థాయిలో హాకీ క్రీడా ఆడిన విద్యార్థులు పెద్దయ్య, ప్రభాకర్ విజయనందం, ప్రతాప్, గోపాల్, శివ, ఖాజా, భీమయ్య, జయరాముడు విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోసం వారు కూడా మాలాగా రాష్ట్రస్థాయిలో హాకీ ఆడాలని ఉద్దేశంతో సొంత ఖర్చుతో హాకీ స్టిక్స్ కొని గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో హాకీ స్టిక్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల మాజీ కమిటీ చైర్మన్ చిన్న వెంకప్ప విద్యార్థుల కోసం హాకీబాల్స్‌ను కొని ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచు అరుణ్ కుమార్ హాజరవడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి మొదటగా పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రస్తుతము హాకీ స్టిక్స్ తీసుకున్న క్రీడాకారులు మంచిగా శిక్షణ పొంది పాఠశాలకు తెర్నేకల్ గ్రామానికి మరియు మండల్ స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో రాణించాలని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, కమిటీ చైర్మన్ ఉప్పర వీరేష్, ఎంపీటీసీ నామాల శ్రీనివాసులు, బెల్లు ఈరన్న, మాజీ ఎంపీటీసీ చాప ఈరన్న, మాజీ కమిటీ చైర్మన్ చిన్నంకప్ప, వైసీపీ నాయకులు వెంకట రాముడు,ఏసేపు లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనేక అనర్థాలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు: బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలకు దారి తీస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి తెలిపారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశావర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల తల్లి, పుట్టబోయే పిల్లలు కూడా బలహీనంగా ఉంటారన్నారు. ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండిన తర్వాత పెళ్లిళ్లు చేస్తే మానసిక ఎదుగుదల ఉంటుందని, పిల్లలను చూసుకునే శక్తి వస్తుందని తెలిపారు. భర్త, అత్తమామలు ఎలా చూసుకోవాలో తెలుసుకుంటుందన్నారు. గర్భిణులు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. రక్తం అభివృద్ధి చెందాలంటే వేరుశనగ విత్తనాలు, బెల్లం తింటే మంచిదని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు విజయ కుమారి, వీరగోవిందమ్మ, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు సుమిత్రమ్మ, జయమ్మ, చిట్టెమ్మ, అయ్యమ్మ, థెరీసమ్మ, ఆదిలక్ష్మీ, వెంకట లక్ష్మి, ఆయా గ్రామాల అంగన్వాడీలు కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైద్యశాలలోని వార్డులు తనిఖీ చేసిన పర్యవేక్షకులు

విశాలాంధ్ర-కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్య శాలలో ప్రతి గురువారం నిర్వహించే గ్రాండ్ రౌండ్స్‌లో భాగంగా పలు విభాగాలైన న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్, బయో కెమిస్ట్రీ, పెథాలజీ,రేడియాలజీ, ఆసుపత్రి ఆవరణ తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డా.సి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆసుపత్రిలోని న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్..బయో కెమిస్ట్రీ విభాగంలోని వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరు గురించి ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వం నుంచి సప్లై అయ్యే రీ ఏజెన్సీ ఏవి ఉన్నాయో మన లోకల్ పర్చేజ్‌లో వాటికి సంబంధించిన స్టాక్ వివరాలు పరిశీలించి అవసరమైన వాటికి ఏ దానికి ఇండియన్ పెట్టుకోవాలా అనే దాని పైన చర్చించారు. ఆసుపత్రిలోని ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టుల గురించి ఆరా తీశారు. పేషెంట్లకు సంబంధించిన రిపోర్టులను త్వరగా ఇచ్చేటట్లు చూడాలని ల్యాబ్ దయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్‌కు ఆదేశించారు. డ్రైనేజీ మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 20, సెప్టెంబర్ 2024

ఘనంగా బైరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నంద్యాల : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నంద్యాల పట్టణంలో ఘనంగా జరిగాయి. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సీనియర్ జర్నలిస్ట్ యంవి రమణారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ సమీపంలోని జమ్ముల పరమేశ్వరీ ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరుపై అర్చన, అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో సాయిబాబా ఉత్సవ విగ్రహంతో పల్లకిసేవ, కేక్ కట్ చేసి భక్తులకు పంపిణి చేసి, శ్రీ సాయిబాబాస్వామికి మధ్యాహ్న హారతి ఇచ్చి సాయి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, యంవి రమణారెడ్డిలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ప్రత్యేక గుర్తింపు పొంది, రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ఎండి సోహెల్, టెలికామ్ సంస్థ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పాణ్యం శ్రీనివాస్ యాదవ్, టీడీపీ నాయకులు పి.వి కృష్ణారావు, కోడూరు సంజీవరెడ్డి, పబ్బతి బొమ్మిరెడ్డి, శశిశేఖర్ శర్మ, అజయ్, సూరి, మద్దూరు పుల్లారెడ్డి, దేవనగర్ దస్తగిరి, కిరణ్ కుమార్, మనోజ్ కుమార్, వుసులూరు విజయ్, సాయిబాబా దేవాలయ వ్యవస్థాపకులు యల్లస్వామి, ప్రముఖ వ్యాఖ్యాత ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రా 2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలు రూపొందించండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : వ్యవసాయ అనుబంధ, పరిశ్రమలు, విద్య, వైద్య తదితర రంగాల్లో 15 శాతం వృద్ధిరేటు సాధించేలా స్వర్ణాంధ్రా 2047 విజన్ డాక్యుమెంట్ కు సంబంధించిన జిల్లా,మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వర్ణాంధ్రా 2047 ప్రణాళికల రూపకల్పనపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రా ఏ2047 లక్ష్య సాధన లో భాగంగా జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ఈ ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలు,సంక్షేమం తదితర శాఖల్లో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా, మరింత అభివృద్ధి సాధించే ప్రణాళికలు ఉండాలన్నారు. టమోటా,ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలు పెంపొందించడం, విద్యా రంగంలో జీరో డ్రాప్ ఔట్స్, రక్తహీనత తగ్గింపు,అక్షరాస్యత పెంపు తదితర అంశాలతో అభివృద్ధి ఎలా సాధించవచ్చు అని ఆలోచించి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. మండల స్థాయిలో ప్రణాళికలను ఏవిధంగా రూపొందించాలి అన్న అంశంపై సిపిఓ, జడ్పీ సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు సంబంధించి విజన్ డాక్యుమెంట్ పై జిల్లాలో రైతులు, పారిశ్రామికవేత్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులతో చర్చించి సమగ్రమైన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.తొలుత కలెక్టర్ శాఖల తొలి 100 రోజుల్లో సాధించిన ప్రగతి గురించి శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు.. సెప్టెంబర్ 19 నుండి వచ్చే వంద రోజులకు మళ్ళీ లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించేలా ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.. ప్రణాళికలను రూపొందించేటపుడు ఆయా శాఖల కార్యక్రమాలు ఆచరణ సాధ్యంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్వో చిరంజీవి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుంది

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : 100 రోజులు పూర్తి చేసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంగళగిరి పార్టీ కార్యాలయంలో కూటమి ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కలిశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన విషయాలను వారి దృష్టికి తెచ్చారు. ఆళ్లగడ్డ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పడం జరిగింది. అలాగే మంత్రి లోకేష్‌తో పాటు ఇతర మంత్రులు ఆళ్లగడ్డ అభివృద్ధికి సంబంధించి తమ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు హామీ ఇవ్వడం జరిగింది.

విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: టాటా కంపెనీ వారు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో స్థానిక కెవిఆర్ గార్డెన్‌లోని కెవిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నరు,ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మేడల్ గెలుపొందిన వారికీ పాఠశాల ప్రిన్సిపాల్ సాధు శ్రీనివాసరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఒక పోటీలో మనం గెలుస్తామో లేదో తర్వాత విషయం ముందు మనము అందులో పోటీ చేయడం చాలా ముఖ్యమన్నారు. ప్రతిఒక్కరు కూడా ప్రతి పోటీలో పాల్గొనాలి. బహుమతులు వచ్చిన రాకపోయినా బాధపడకుండా మరోసారి మరో పోటీలో ప్రయత్నం అనేది చేయాలి ఏదో ఒక రోజు ఖచ్చితంగా ప్రతి ఒక్కరికి విజయం అనేది వరిస్తుందని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ విరాళాలు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం రిలీఫ్ ఫండ్‌కు శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన రూ. 2, 22,70,749 ల విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అందజేశారు. వరద విపత్తులో సర్వం కోల్పోయిన విజయవాడ వాసులకు మేము సైతం అంటూ ఎమ్మెల్యే బుడ్డా పిలుపు మేరకు ముందుకు వచ్చి విరాళాలు అందించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాన్ని ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఎన్.యం.డి ఫరూక్,టీసీ జనార్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-పాములపాడు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించారు. కార్యక్రమానికి సృష్టి వ్యాధి వైద్య నిపుణులు డిపిఎమ్ఓ వెంకటేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాపించే విధానము, చికిత్స గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల ఎటువంటి వివక్ష చూపించరాదని, చర్మంపైన ఎటువంటి స్పర్శ లేని మచ్చలు వున్న వెంటనే అరోగ్య కార్యకర్తను సంప్రదించి, తగిన సలహా మరియు చికిత్స తీసుకోవాలని సూచించడము జరిగింది.ఆరోగ్య పర్యవేక్షకురాలు మద్దమ్మ కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే గురించి విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.ఎం.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, ఆరోగ్య కార్యకర్త పుల్లమ్మ, మరియు ఆశ కార్యకర్తలు, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వాములు కావాలి



విశాలాంధ్ర-చాగలమర్రి : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావలని ఎంపీడీవో మహబూబ్ దౌలా పిలుపునిచ్చారు. చాగలమర్రి కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ కలలు కన్న స్వచ్ఛా భారత్ ఏర్పాటు కు కృషి చేస్తామని,గ్రామ గ్రామానికి స్వచ్ఛా ఆంధ్ర మిషన్, తద్వారా స్వచ్ఛా భారత్ మిషన్ కోసం ప్రచారం చేస్తానని,అంతేకాకుండా పరిసరాలు అపరిశుభ్రమం చేయని ఇతరులను అపరిశుభ్రం చేయనివ్వనని ప్రతిజ్ఞ చేసారు.సర్పంచ్ తులసమ్మ,వార్డు సభ్యులు మౌళాళి,ఈఓఆర్డి,ఇన్‌చార్జ్ ఈఓ తాహీర్‌హుసేన్, మండల పరిషత్ కార్యాలయ,పంచాయితీ,ఉపాధిహామి,సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

వాణిజ్య అభివృద్ధి డీ- మ్యాక్స్ తోనే సాధ్యం

విశాలాంధ్ర- పాణ్యం : తమ సమగ్ర వాణిజ్య అభివృద్ధి డీ- మ్యాక్స్ తోనే సాధ్యమవుతుందని.. అందుకు అనుగుణంగా మరో సరి కొత్త క్యాబ్-ఛాసిస్ వేరియంట్ ను చేర్చినట్లు ఇసుజు మోటార్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో పేర్కొన్నారు. వాహన వినియోగదారుల డిమాండ్ మేరకు డీ- మ్యాక్స్ 1.7 క్యాబ్- ఛాసిస్ ఎస్ డిటీ వేరియంట్ లోడ్ - బాడి కాన్ఫీ గూరేషన్ పెంచేందుకు అనుకూలం గా అందించే ఒక ఖచ్చితమైన ఎంపిక అని కిషిమోటో అన్నారు. ఇ సూజు డి-, మ్యాక్స్ హెవీ-డ్యూటీ ఐ గ్రిప్ ఛాసిస్స్ కాగా.. డి మ్యాక్స్ 1.7 క్యాబ్ ఛాసిస్స్ ఎస్ డి టి వేరి యంట్ ప్రారంభంతో.. మేము తమ వినియోగదారులు ఎంచుకునేదుకు వివిధ వ్యాపారాల అవతాల కొరకు ఒక సమగ్ర ఉత్పత్తి ఎంపికను అందిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలో పెరుగుతున్న రవాణా అవసరాల నేపథ్యంలో ఆధునిక వినియోగదారులు తమ వ్యాపారాలకు కీలకమైన ఉత్పాదకతను పెంచే బహుముఖ ప్రజ్ఞ.. పనితీరును అందించే విశ్వస నీయమైన వాహనం కోసం ఎదురు చూసే లాంటివారికి డీ మ్యాక్స్ 1.7 ఛాసిస్ అనుకూలమైన వాహనంగా కిషిమోటో పేర్కొన్నారు. వినియోగదారులు 'తమ అభివృద్ధి పథంలో ముందడుగు' వేసేందుకు ఎంతగానో ఉపకరిస్తుం దని టోరు కిషిమోటో పేర్కొన్నారు. ఈ వాహనం చెన్నై ఎక్స్ షోరూం ధర రూ.9.99 లక్షల నుండి ప్రారంభ మవుతుందన్నారు. వాహనం బుకింగ్స్ ప్రారంభమయ్యాయని.. త్వరగానే వాహనాలు అందిస్తామని చెప్పారు.

చురుగ్గా సాగుతున్న మార్లమడికి రోడ్డు

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద వాల్మీకి సర్కిల్ నుండి మార్లమడికి వరకు రోడ్డు అధ్వానంగా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5.35 కోట్ల నిధులను విడుదల చేసింది ఐదు కిలోమీటర్ రోడ్డు అధ్వానంగా మారి ప్రజలు ఎంతో అవస్థలు పడ్డారు అయితే రోడ్డు నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి కొత్త రోడ్డు నిర్మాణం కోసం అధికారులు మెటల్ వేసి, నీరు పోసి రోలర్ తిప్పి తారు వేయడంతో ప్రజల రాకపోకలకు ఎంతో అనుకూలమైంది కొత్త రోడ్డు నిర్మాణం పట్ల ఇరు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు కొత్త రోడ్డు నిర్మించడం వల్ల సులభంగా గ్రామాలకు తరలిపోతున్నామని రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేదని సర్పంచ్ ఎంకప్ప తెలిపారు రోడ్డు అద్వానంగా ఉండడం వల్ల ప్రజలు విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడ్డారని రోడ్డు నిర్మాణానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు కొత్త రోడ్డు ఏర్పడడం వల్ల దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామికి, ఎల్లార్తి షేక్షావలి,శేషావలి దర్గాలకు వెళ్లే భక్తులకు ఎంతో అనుకూలమైంది ప్రజలు రోజు ఉపాధి కోసం కర్ణాటక రాష్ట్రాలకు తరలి వెళ్తున్నారు విద్యార్థులు ఉన్నత చదువుల కోసం బళ్ళారి సిరుగుప్ప తదితర ప్రాంతాలకు రోజు బస్సుల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు నిర్మాణం వల్ల సమయం ఎంతో ఆదావుతుందని సులభంగా ప్రయాణిస్తున్నామని ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉన్నదని ప్రజలు పేర్కొన్నారు కొత్త రోడ్డు వేయడం పట్ల మార్లమడకి, నాగార కన్వీ, హున్నూర్, హెన్నూరు కొత్తల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తప్పాయని సర్పంచులు తెలిపారు ఉన్నత చదువుల కోసం విద్యార్థులు సైకిళ్ళు, బస్సుల ద్వారా వెళుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారుఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతానికి సింగల్ కోటింగ్ తారు వేస్తున్నామని మళ్లీ డబల్ కోటింగ్ తారువేస్తామని ఎంతో నాణ్యతతో రోడ్డు నిర్మిస్తున్నామని ప్రజలు రోడ్డును కాపాడుకోవాలని రోడ్డు ధ్వంసం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక రూపొందించండి

విశాలాంధ్ర-నంద్యాల : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి నవంబరు 1వ తేదీన ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, సీపీఓ వేణుగోపాల్, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఏడాదికి 15శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాధ్ర ఏ2047 విజన్ ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈవిజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నట్టు సిఎస్ పేర్కొన్నారు. ఈనెల 21 నుండి అక్టోబరు 5లోగా స్వర్ణాంధ్ర 2047పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల,మున్సిపల్, గ్రామ పంచాయితీ స్థాయిల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ వెల్లడించారు. జిల్లా కలక్టర్ల స్థాయిలో రైతులు, ప్రముఖ వ్యక్తులు, ఇతర ప్రముఖ సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపి, ఎంఎల్ఏ, ఎంఎల్సి తదితర ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సిఎస్ సూచించారు. స్వర్ణాంధ్ర ఏ2047పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 21 నుండి అక్టోబరు 5వ తేదీల మధ్య వివిధ పాఠశాలల,కళాశాలల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాస రచన,వ్యకృత్వ తదితర పోటీలను నిర్వహించాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.

రిడ్జ్ టైక్వాండో విద్యార్థుల అద్భుత ప్రతిభ

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: నగర సమీపంలోని రిడ్జ్ పాఠశాల విద్యార్థులు తమిళనాడులోని కారైకుడి మండలంలో సెప్టెంబర్ 10 నుండి 13 వరకు జరిగిన టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరచారు. ఈ పోటీలలో రిడ్జ్ పాఠశాల విద్యార్థులు ఏకంగా 6 పతకాలు కైవసం చేసుకున్నారు. యస్. ప్రణయ (10వతరగతి), టి. కీర్తి (9వ తరగతి), ఎన్.యశ్వంత్రెడ్డి (9వ తరగతి) స్వర్ణపతకాలు సాధించగా, టి.వెంకట తేజోదయ్(10వ తరగతి) రజత పతకం, పి. తనూష (10వ తరగతి), కె. సాత్విక్ (10వ తరగతి) కాంస్య పతకాలు సాధించారు. అండర్ - 17 బాలికల విభాగంలో 3 పతకాలు సాధించి మొదటి ఓరల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. అండర్ - 17 బాలుర విభాగంలో 3పతకాలు సాధించి రెండవ ఓవరలా ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా టైక్వాండో నిర్వాహకులు ప్రత్యేక బహుమతులతో సత్కరించారు. పతకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల సి.ఇ.ఓ గోపీనాథ్ గారు,శ్రీమతి సౌమ్యగోపీనాథ్ గారు, డీన్ రాజేంద్రన్ గారు, ప్రిన్సిపల్ రాజ్యమల్ గారు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కారకులై న టైక్వాండో మాస్టర్ సుందరాజుకు పాఠశాల యాజమాన్యం వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

పరీక్షలకు అంతా సిద్ధం చేసిన అధికారులు

విశాలాంధ్ర-కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్ టి కే నాయక్ ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయం పరిధిలో శుక్రవారం నుండి ఈనెల 29 వరకు జరగనున్న పీ.జీ స్పెషల్ సప్లిమెంటరీ పరీక్ష కు 55 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షను ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు వర్సిటీలో జరుపుటకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధంచిన హాల్ టికెట్లు ఆయా కళాశాల ల ప్రధానోపాధ్యాయులకు పంపడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్ హాల్ టికెట్లు తీసుకోని పరీక్షా కేంద్రాలకు అరగంట ముందు చేరుకోవాలని ప్రకటన లో తెలిపారు.

గోవిందమ్మను అవమానపరిచి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చిప్పగిరి: పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంటకు చెందిన మాదిగ గోవిందమ్మపై దాడి చేసి అవమాన పరిచిన అగ్రకులస్తుల వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాదిగ గోవిందమ్మను పరామర్శించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ గోవిందమ్మ పై కొందరు అగ్ర కులస్తులు అమానుషంగా దాడి చేసి కులం పేరుతో దూషించి వివస్త్రను చేసి ఊరంతా నగ్నంగా ఊరేగించి సభ్య సమాజం తలదించుకునేలా వందలాది మంది దాడి చేయడం సిగ్గుచేటన్నారు. చంటి సినిమాను తలిపించేలా కల్లుకుంట ఘటన జరిగిందని పోలీసులు అంకుశం సినిమాలో రాజశేఖర్ పాత్ర పోషించాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్సీ కమీషన్, మహిళా కమీషన్ కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలవాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మాదిగ గోవిందమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మాదిగ గోవిందమ్మకు వారి కుటుంబానికి అండగా ఉంటాం అధైర్య పడవద్దని బాధ్యతరాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ, హలహర్వి మండల అధ్యక్షులు వీరేష్, చిప్పగిరి మండల అధ్యక్షులు కరెంట్ గోవిందు మాదిగ, గూల్యం వీరేషప్ప, ఖాజీపురం రాంబాబు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత-ప్రతి ఒక్కరి బాధ్యత -కో-ఆర్డినేటర్ హేమలత

విశాలాంధ్ర- కోడుమూరు : వ్యక్తిగత శుభ్రత,ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కో-ఆర్డినేటర్ హేమలత అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు లోని కేజీబీవీ,అల్బిసోలా పాఠశాలలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలను జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కో-ఆర్డినేటర్ హేమలత ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.గురువారం కోడుమూరు చేరుకున్న ఆమె పట్టణంలోని స్థానిక కేజీబీవీ,అల్బిసోలా పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఆరోగ్య వైద్య సేవ కార్యక్రమాలను పరిశీలించి, వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రతి గురువారం రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు తీసుకోవాలన్నారు.నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400య.జి మాత్రలు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున ఏ కారణం చేతనైన తీసుకోనటువంటి విద్యార్థులు 25వ తేదీన జరిగే మాప్ అప్ ప్రోగ్రాంలో తీసుకోవాలని తెలియజేశారు.

కల్లపత్రిని సందర్శించిన ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ హేమలత

మండలంలోని కల్లపత్రి గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ హేమలత తనిఖీ చేసి వైద్య సిబ్బందికి తగిన సూచనలు చేశారు.కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోడుమూరు ఎంపిహెచ్ఈఓ నరసప్ప,హెల్త్ సూపర్వైజర్స్ కే.కమాల్ సాహెబ్, ఉమాబాయి,మండల విద్యాధికారి శరభయ్య,భవాని,అల్బిసోలా,కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాల ఉపాధ్యాయులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మసీదులకు మంత్రి చేయూత

విశాలాంధ్ర-నంద్యాల : విజయవాడ వరద ప్రాంతంలో నష్టపోయిన మసీదులకు అంజుమన్ అహలే ఇస్లాం ప్రొద్దుటూరు, కడప జిల్లా, కర్నూల్ ముస్లిం సోదరులు, జహీర్ అలీఖాన్ల ఆధ్వర్యంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సహకారంతో మసీదులకు మైక్ సెట్లు, ముసలాల్లను రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వరద ప్రాంతంలో పరామర్శించే ప్రక్రియలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాలలో సందర్శించినప్పుడు మసీదులోకి వెళ్లడం జరిగిందన్నారు. మసీదులు పూర్తిగా నీటిలో మునిగిపోయి నీటి మోటార్లు, మైక్ సెట్లు, స్పీకర్లు, జానిమాజ్ అన్ని మునిగిపోయి ఒక్క మసీదుకు లక్ష నుంచి రెండు లక్షల నష్టం వాటిల్లినట్టు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈఅంశాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం దగ్గరున్న నిధుల సమస్యను గుర్తించి అన్ని ప్రభుత్వ చేయాలంటే సాధ్యం కాదని ప్రభుత్వంతో పాటు తన వంతు కర్తవ్యాన్ని ప్రతిఒక్కరూ నిర్వహించాలనే ఉద్దేశంతోనే రాయలసీమ ప్రాంతంలో ముస్లిం అధికంగా ఉన్నందున కొంతమంది ముఖ్య నాయకులతో మాట్లాడి వెంటనే వాటికి మరమ్మతులు చేపిస్తే బాగుంటుందని బోర్డు సీఈఓ నివేదికను కోరగా దాదాపు 60 మసీదుల్లో వరద ప్రభావానికి దెబ్బతిన్నట్టుగా తెలిపారు.ప్రొద్దుటూరు కర్నూలుకు చెందిన ముస్లిం సోదరులు మొదటి విడతగా నష్టపోయిన 60 మసీదులకు మైక్ సెట్లు ఇవ్వడానికి ముందుకొచ్చారని మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.రూ.9 లక్షల ఖర్చుతో కూడిన 60 మైక్ సెట్లను అంపలిఫైర్స్, రూ.13 లక్షల ఖర్చుతో కూడిన జానిమాజ్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్సులు ఏంఏస్ బేగ్, అబ్దుల్ రజాక్, మౌలానా హుస్సేన్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇస్మాయిల్ ఖురేషి, తౌహిద్ అంజుమ్, నాదిర్ బాషా, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు సీఎంకు అందజేసిన మంత్రి

విశాలాంధ్ర-నంద్యాల : రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ప్రజలు అందించిన చెక్కులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేయడం జరిగిందని మంత్రి ఫరూక్‌తెలిపారు.ఈసందర్భంగా మం త్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని పిలుపు నివ్వడంతో నంద్యాల ప్రజలు ముందుకొచ్చి వారి వంతు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని, ఆ చెక్కులను మొదటి విడతలో మంత్రి లోకేష్ కు అందించడం జరిగిందని, రెండో విడతలో సీఎం చంద్రబాబుకు నేడు చెక్కులను ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.

జీ తెలుగు మెగా ఈవెంట్ ముక్కుపుడక

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : నిరంతరం వినోద కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు బుల్లితెర అభిమానులకు తమకు ఇష్టమైన నటీనటులను నేరుగా కలిసే అవకాశం కల్పిస్తోంది. జీ తెలుగు ప్రేక్షకులు తమ అభిమాన సీరియల్ తారలను ప్రత్యక్షంగా కలవడమే కాదు, ఇంటికి పిలిచి ఆతిథ్యం అందించే అరుదైన అవకాశం కల్పిస్తోంది. ఆరంభం నుంచే ఆసక్తికరమైన కథ, ఆకట్టుకునే మలుపులతో కొనసాగుతున్న జీ తెలుగు సీరియల్స్ ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్యకాంతం నటీనటులతోపాటు ఇతర నటీనటులు ఈ నెల 21న మన గుంతకల్లో నిర్వహించనున్న మెగా ఈవెంట్ ముక్కుపుడక మహారాణి మెగా జగద్ధాత్రి.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతున్నారు. ఇక ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా, పలువురు జీ తెలుగు నటీనటులు సందడి చేయనున్నారు. గుంతకల్ రైల్వే గ్రౌండ్ వేదికగా శనివారం సాయంత్రం 5.30 గంటల నుంచి ముక్కుపుడక మహారాణి మెగా జగద్ధాత్రి మెగా ఈవెంట్ పేరున ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరగనుంది. ఇక ఈ కార్యక్రమంలో భాగంగా గుంతకల్ ప్రేక్షకులకు జీ తెలుగు మరో సర్‌ప్రైజ్ అందించనుంది.

సంజయ్ గైక్వాడ్ నోటి దురుసు తగ్గించుకోవాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మురళీకృష్ణ

విశాలాంధ్ర-జిల్లా జిల్లా పరిషత్తు: శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మరియు బిజెపి నాయకులు నోటి దురుసు తగ్గించుకోవాలని రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట గల మహాత్మ గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన చేపట్టారు. మురళి కృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ, శివసేన (షిండే వర్గం) నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అవమానకరంగా బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తున్నారని ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్న మోడీ, అమిత్ షాలు పట్టించుకోకపోవడం వెనుక కుట్ర దాగి వుందన్న అనుమానం కలుగుతోందన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీకి దేశంలో ప్రజాదరణ పెరిగిందని ఇది జీర్ణించుకోలేక ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుందని ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. విద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మురళీకృష్ణ డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి సంజయ్ గైక్వాడ్ పైన కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, సిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.